WWW.NETIDARSHINI.COM
PRGI NO:APTEL/26/A5450
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం...
www.epaper.netidarshini.com
బుధవారం 16-09-2026

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ఆన్లైన్ చేయించుకోవడానికి నేటి సాయంత్రం వరకు మాత్రమే అవకాశం



**ముమ్మిడివరం, సెప్టెంబర్ 15, ( నేటి దర్శిని )** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయ కమిషనర్ ఛాంబర్ నందు కమిషనర్ పి.రవివర్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశముల ప్రకారం ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల దరఖాస్తులు ఆన్ లైన్ చేయించుకొనుటకు రేపు అనగా ది.16.09. 2026 బుధవారం సాయంత్రం వరకూ అవకాశం కల్పించటం జరిగిందని, ఈ అవకాశం అర్హులందరూ తమ పరిధిలో గల స్వర్ణ వార్డులకు వెళ్ళి ఆన్లైన్ చేయించుకోవాలని కోరారు.

## 1345 వ రోజుకు చేరుకున్న లయన్ కె లక్ష్మయ్య బ్రహ్మార్పణ్ లయన్ ఉచిత భోజన పథకం





**తాళ్ళరేవు,సెప్టెంబర్ 15, ( నేటి దర్శిని )** కాకినాడ జిల్లా తాళ్లరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరాటంకంగా కొనసాగుతున్న లయన్ కె లక్ష్మయ్య బ్రహ్మార్పణ్ లయన్స్ ఉచిత అభాగ్యుల భోజన పథకం మొదలై మంగళవారం నాటికి 1345 వ రోజుకు చేరుకుంది.ఈరోజు అన్నదాత, జోన్ – 1, జోన్ చైర్ పర్సన్ లయన్ పొన్నాడ పేరయ్య రాజు ఎం జె ఎఫ్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులచే బ్రహ్మార్పణ్ లో అభాగ్యులకు భోజనములు, డ్రింక్స్ ఏర్పాటు చేసారు.వీరికి ఆ అభాగ్యుల ఆశీస్సులు మరియు వీరి సేవ దృక్పథానికి మరియు లయన్ పొన్నాడ పేరయ్య రాజు పుట్టినరోజు సందర్భంగా లయన్స్ సభ్యులు ప్రత్యేక శుభాభినందనలు, శుభాశీస్సులు తెలియజేశారు.

## తాళ్లరేవులోని డి ఏ ఈ ఐ మరియు యు ఈ టి ఎస్ కేంద్రంలో ఘనంగా యూ ఈ టి ఎస్ వ్యవస్థాపక దినోత్సవం






**తాళ్ళరేవు,సెప్టెంబర్ 15, ( నేటి దర్శిని )** కాకినాడ జిల్లా తాళ్లరేవులోని డీఏఈఐ మరియు యూఈటీఎస్ కేంద్రంలో యూఈటీఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా యూఈటీఎస్ సంయుక్త సంచాలకులు ఎస్.వి.ఎస్.ఎన్. రెడ్డి జన్మదిన వేడుకలను కూడా సిబ్బంది నిర్వహించి, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా యూఈటీఎస్ నాయకత్వం అందిస్తున్న నిరంతర మార్గదర్శకత్వం మరియు సహకారానికి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. సిబ్బంది సభ్యులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది యూఈటీఎస్ అందిస్తున్న వివిధ సేవలు, సంస్థ కార్యకలాపాలు మరియు విద్యార్థులకు అందిస్తున్న సహకారం గురించి వివరించారు. కార్యక్రమంలో స్టీఫెన్, శ్రీకాంత్, సతీబాబు, ప్రసాద్, ఉదయకుమారి, నాగమణి, అమల తదితరులు పాల్గొన్నారు. యూఈటీఎస్ మరింత అభివృద్ధి సాధించి, నిరంతర విజయాలను అందుకోవాలని, సంస్థ సిబ్బంది మరియు విద్యార్థులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

## మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-I ఉచిత శిక్షణ దరఖాస్తుకు ఈ నెల 25 వరకు గడువు పెంపు

-మైనారిటీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

-మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు




**అమరావతి,సెప్టెంబర్ 15, ( నేటి దర్శిని )** రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్–2026ను అనుసరించి గ్రూప్–I పరీక్షలకు పోటీపడే మైనారిటీ అభ్యర్థులను ఉచిత శిక్షణకు ఎంపిక కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు గడువును మరోసారి పెంచినట్లు మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలోని సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం ) ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనని మంత్రి గుర్తు చేశారు. ఈనెల 10వ తేదీ వరకు నిర్దేశించిన గడువు ను 15 వ తేదీ వరకు పొడిగించిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. అయితే ఈ గడువును మరోసారి పెంచి ఈనెల 25వతేది వరకు దరఖాస్తు చేయడానికి పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు దరఖాస్తు చేయని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఈ అదనపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పొడిగించిన గడువు లోపు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఏపీపీఎస్సీ గ్రూప్–1 సివిల్ పరీక్షకు హాజరుకావాలనుకునే మైనారిటీ అభ్యర్థులకు శ్రేష్ఠమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సహకారాన్ని అందించడమే ఉచిత శిక్షణా కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.మరిన్ని వివరాల కోసం సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం),మైనారిటీ సంక్షేమ శాఖ,వెబ్సైట్: https://apced-mmwd.org ఫోన్: 08645–297535 / 7386789966. సంప్రదించాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఆదిమూర్తి నగర్ వినాయకుడు

-గత ఏడాది రూ.31 వేలకు గణేష్ లడ్డూ దక్కించుకున్న ముస్లిం మహిళ..

-ఈసారి కూడా వేలంలో పాల్గొనేందుకు సిద్ధం



**సెప్టెంబరు సెప్టెంబర్ 15, ( నేటి దర్శిని )** అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్, గుల్జార్పేట్ ప్రాంతాలకు చెందిన హిందూ, ముస్లిం యువకులు మతాలకు అతీతంగా ఏటా కళింగ షాపింగ్ మాల్ రోడ్డులో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. చందాల ద్వారా వచ్చిన మొత్తాన్ని విగ్రహ ప్రతిష్ఠకు వినియోగించగా మిగిలిన ఖర్చును యువకులే భరిస్తూ వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనే యువకుల్లో ఎక్కువ మంది సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యావంతులే కావడం విశేషం. ప్రతి ఏడాది వినాయక విగ్రహం ఎదుట లడ్డూ వేలం నిర్వహిస్తారు. ముస్లిం యువత కూడా వినాయకుడిని దర్శించుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. నిమజ్జనం రోజున పెద్దలు లడ్డూ వేలంలో పాల్గొంటారు. గత ఏడాది ఖాసింబీ (61) అనే ముస్లిం మహిళ రూ.31 వేలకు వినాయక ఉత్సవ లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. అనంతరం లడ్డూను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా ఇంటికి తీసుకెళ్లారు. ఈ ఏడాది కూడా లడ్డూ వేలంలో పాల్గొంటానని ఖాసింబీ తెలిపారు. అనంతపురంలో కుల, మతాలకు అతీతంగా మతసామరస్యంతో జీవిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. తాను ప్రతిరోజూ ఐదుసార్లు నమాజ్ చేస్తానని, అదే సమయంలో కుటుంబ సభ్యులతో సమానంగా హిందువులతో ఆప్యాయత, అనురాగాలు ఉన్నాయని చెప్పారు. గణేష్ ఉత్సవ లడ్డూను తాము ఎంతో పవిత్రంగా భావిస్తామని ఆమె తెలిపారు. ఆదిమూర్తి నగర్ వినాయక ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

## మహిళా క్రికెట్‌కు డబ్ల్యూపీఎల్ వేదిక

-గ్రామీణ ప్రతిభకు రాష్ట్ర స్థాయిలో అవకాశాలు..

-జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారిణులను తీర్చిదిద్దే లక్ష్యం




**విజయవాడ, సెప్టెంబర్ 15, ( నేటి దర్శిని )** మహిళా క్రికెట్ ప్రతిభను వెలికితీసేందుకు ఆంధ్రప్రదేశ్ మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) చక్కటి వేదికగా నిలుస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. డబ్ల్యూపీఎల్ టీజర్‌ను మంగళవారం ఆమె విడుదల చేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ ఆపరేషన్స్ కళ్యాణ్ కృష్ణ, సీఏఓ జైకిషన్ లీగ్ నిర్వహణ, ప్రత్యేకతలు, క్రీడాకారిణులకు కల్పిస్తున్న అవకాశాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను గుర్తించి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటేందుకు డబ్ల్యూపీఎల్ ద్వారా అవకాశం లభిస్తుందని శైలజ పేర్కొన్నారు. మహిళా క్రికెటర్లు దేశం గర్వించేలా రాణిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్న క్రీడాకారిణులను స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది యువతులు క్రికెట్‌లోకి రావాలని సూచించారు. తెలుగు తేజం శ్రీచరణి వంటి ప్రతిభావంతులు మరింత మంది వెలుగులోకి రావడానికి ఈ లీగ్ దోహదపడుతుందని అన్నారు. సరైన అవకాశాలు, ప్రోత్సాహం అందితే మహిళా క్రీడాకారిణులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ఉన్నతంగా రాణించగలరని శైలజ తెలిపారు. క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు డబ్ల్యూపీఎల్ వంటి టోర్నమెంట్లు కీలకమన్నారు. ఈ నెల 19 నుంచి మంగళగిరిలో లీగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న ఏసీఏను అభినందించారు.

## కేశవరెడ్డి మృతికి కాపు రామచంద్రారెడ్డి నివాళి

-పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే..

-అంతిమయాత్రలో పాడె మోసిన కాపు



**అనంతపురం, సెప్టెంబర్ 15, ( నేటి దర్శిని )** రాయదుర్గం పట్టణానికి చెందిన మాజీ వ్యక్తిగత కార్యదర్శి రామకృష్ణారెడ్డి తండ్రి కేశవరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి, ఇండియన్ రెడ్‌క్రాస్ అనంతపురం జిల్లా మాజీ చైర్మన్ కాపు భారతి మంగళవారం రామకృష్ణారెడ్డి స్వగృహానికి చేరుకుని కేశవరెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోధైర్యం కలగాలని కాపు రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. అనంతరం కేశవరెడ్డి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు.కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు డిష్ గోవింద్, పెద్ద వన్నూరప్ప, షబ్బీర్, వాల్మీకి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్‌లో నూతన సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

-నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూరు,సెప్టెంబర్ 15, ( నేటి దర్శిని )** నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పనతో పాటు నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి వరుస చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ 11వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.7.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టి మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.గతంలో నిర్లక్ష్యానికి గురైన కాలనీల్లో ప్రాధాన్యత క్రమంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం నందికొట్కూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులపై మంత్రి టీజీ భరత్‌ను ఎమ్మెల్యే గిత్త జయసూర్య మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారులు, రెవెన్యూ తదితర సమస్యలతో పాటు చేపట్టాల్సిన నూతన అభివృద్ధి ప్రాజెక్టులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వివరించిన అంశాలపై మంత్రి టీజీ భరత్ సానుకూలంగా స్పందించారని, నియోజకవర్గ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం, నిధులు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## తల్లిదండ్రుల కమిటీ పునర్వ్యవస్థీకరణ మరియు ఎన్నికల ప్రకటన

**తాళ్ళరేవు, సెప్టెంబర్ 15, ( నేటి దర్శిని )** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పరిధిలోని అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీ పునర్వ్యవస్థీకరణ సంబంధించి 15–09–2026 తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 15వ తేదీన పునర్నియామకానికి నోటిఫికేషన్ విడుదల,18వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల లోపు ఎన్నికల ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డులో ప్రదర్శించడం,18వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు మరియు సవరణలు స్వీకరించడం మరియు పరిశీలించడం,25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు తుది ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డులో ప్రదర్శించడం,29వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాల యజమాన్య కమిటీ సభ్యుల ఎన్నికలు,29వ తేదీ మధ్యాహ్నం 1:30 కు చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక,29వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం,29వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి 3:30 వరకు పాఠశాల యాజమాన్య కమిటీ యొక్క మొదటి సమావేశం నిర్వహించవలసి ఉంటుందని తాళ్ళరేవు మండల విద్యాశాఖ అధికారులు ఏ మంగాయమ్మ,ఎం ఉమ తెలియజేశారు.ఎన్నికల ప్రక్రియలో సంబంధిత నిబంధనలు మరియు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఓటర్ల జాబితా ప్రదర్శన, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా ప్రకటన తదితర కార్యక్రమాలను నిర్ణీత సమయాల్లో పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.

## మూడో రోజుకు చేరిన బాయన బాబ్జి దీక్ష

-నగరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్



**భవానిపురం, సెప్టెంబర్ 15, ( నేటి దర్శిని )** కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నగరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నగరాల సంఘం అధ్యక్షుడు బాయన బాబ్జి చేపట్టిన నిరాహార దీక్ష మంగళవారం మూడో రోజుకు చేరుకుంది. విజయవాడ బ్రాహ్మణవీధిలోని నగరాల కార్యాలయం ఎదుట ఆయన దీక్షకు దిగిన విషయం తెలిసిందే. దీక్షకు రాష్ట్ర నగరాల సంఘం నాయకులతో పాటు రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బాయన బాబ్జి ఆరోగ్య పరిస్థితిపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీక్ష కారణంగా ఆయన ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి చైర్మన్ పదవిని భర్తీ చేయాలని కోరారు.

